క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గాండ్లపెంట: మలమీదపల్లి సచివాలయ పరిధిలోని కోటూరులో ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి నూతనంగా మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ ఉంటుందన్నారు.

16న మద్దెలచెరువులో జాతర

కనగానపల్లి: మండలంలోని మద్దెలచెరువులో ఈ నెల 16 నుంచి ఊరుజాతర నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. సుమారు 60 ఏళ్ల తర్వాత జరుగుతున్న జాతరను గ్రామంలో ప్రజలు శాంతి, సౌభాగ్యాలు పొందేందుకు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

రక్తహీనత నివారణపై అవగాహన



మాట్లాడుతున్న పీడీ నర్సయ్య

పుట్టపర్తి: బాలికల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని డీఆర్‌డీఏ పీడీ నర్సయ్య అన్నారు. ఆయన శుక్రవారం బుక్కపట్నం మండలం పాముదుర్తి ఉన్నత పాఠశాలలో బాలికలకు రక్తహీనత నివారణపై పలు సూచనలు, సలహాలిచ్చారు. 10 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు బాలికల్లో రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. హెచ్‌ఎం శివప్రసాద్, డీపీఎం నాగరాజు, ఏపీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఓడీ చెరువు: పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ అన్నారు. మండలంలోని ఎం.బీ.క్రాస్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికశాతం మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. తగిన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే రక్తహీనతకు చెక్ పెట్టొచ్చన్నారు. ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీదేవి, సుశీలమ్మ , హెచ్‌ఎం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు

తాడిమర్రి: మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం వైద్య సిబ్బంది పారిశుధ్య చర్యలు చేపట్టా రు. తాడిమర్రి, నిడిగళ్లు, అగ్రహారం, దాడితోట, కునుకుంట్ల తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వీధుల్లో పర్యటించి మురుగునీటి కాలువలు, గుంతల్లో పైరిత్రియమ్ మందును పిచికారీ చేశారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లి రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో తాడిమర్రి సర్పంచు బండారు బాలమ్మ, రామపురం సర్పంచు కుంటాల పుల్లయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీలు

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైందని హెచ్‌ఎం లక్ష్మీనారాయణరెడ్డి, పీఈటీ వీర తెలిపారు. స్థానిక సుందరయ్యనగర్‌లోని గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థిని ఐశ్వర్యను వారు అభినందించారు. అండర్–14 విభాగంలో అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని ఐశ్వర్య ప్రతిభ చూపి ఇంటర్ డిస్ట్రిక్ టీంకు ఎంపికై త్వరలో తాడేపల్లిగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుందని వారు తెలిపారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు..

ధర్మవరం అర్బన్: విశాఖపట్నంలోని అనకాపల్లి పట్టణంలో శనివారం నుంచి 9వ తేది వరకూ నిర్వహించే అండర్-19 బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరానికి చెందిన క్రీడాకారుడు సిరాజ్ ఎంపికైనట్లు ధర్మాంబ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని బాస్కెట్ బాల్ కోర్టులో శుక్రవారం క్రీడాకారుడిని అసోసియేషన్ సభ్యులు అభినందించారు. గత డిసెంబర్‌లో అనంతపురంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరఫున సిరాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి హిదయ్‌తుల్లా, ఉపాధ్యక్షుడు నిమ్మ చంద్రశేఖర్, కోచ్ సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి



నల్లమాడ: వృద్ధురాలికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కదిరి: లబ్ధిదారులకు సంక్షేమ ఫలాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి



ఆత్మకూరు: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- 'గడప గడప'లో ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి , డా.పీవీ సిద్దారెడ్డి

నల్లమాడ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెరువువాండ్లపల్లి, సీ.కొత్తపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజా సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందచేశారు. ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగన్న విద్యా దీవెన, జగన్న విద్యా వసతి దీవెన, కాపు నేస్తం , నేతన్న నేస్తం, వైఎస్సార్ సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, వైఎస్సార్ జలకళ తదితర పథకాల ద్వారా కలిగిన లబ్ధిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టి కి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీపీ సునీతాబాయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, నరసింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'లోనూ అపూర్వ ఆదరణ

కదిరి: ప్రభుత్వం చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందుతున్నట్లు ఎమ్మెల్యేకు ప్రతి గడపలోనూ వివరించారు. శుక్రవారం కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామంలో పర్యటించారు. ఆయనకు ప్రతి గడపలో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రజలు ఆయన దృష్టికి తెచ్చిన స్థానిక సమస్యలు కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు.

హామీలన్నీ నెరవేర్చాం

అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అక్కడే విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు దాదాపుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని, అయినా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే చంద్రబాబుతో పాటు ఎల్లో మీడియాకు నచ్చలేదని ఆయన ఆరోపించారు. ప్రజలు మెచ్చిన సంక్షేమ పాలనను ప్రజల చెంతకే తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

టీడీపీ, ఎల్లో మీడియాకు ఖర్మ పట్టింది

దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఏపీ ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు సభలకు జనం రాకపోవడంతో చివరకు ఇతర రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాలకు వచ్చిన జనాన్ని బాబు సభకే వచ్చినట్లు ఫొటోలు మార్ఫింగ్ చేసి చూపాల్సిన ఖర్మ టీడీపీతో పాటు ఎల్లోమీడియాకు పట్టిందన్నారు. ఇందేం ఖర్మరా బాబు అని జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి, స్థానిక కౌన్సిలర్లు మహమ్మద్, ఆవులస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాదిక్, ప్రణీత్‌రెడ్డి, పిచ్చిలి శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాగాణులైన బీడు భూములు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

ఆత్మకూరు: నియోజకవర్గంలో ఉన్న బీడు భూములు కాస్త మాగాణులుగా మార్చి రైతే రాజు అనేలా చేసిన ఘనత మీదే అన్న అంటూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో ఆత్మకూరు మండలం రంగంపేటకు చెందిన రైతులు, మహిళలు కలిసి తమ ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం రంగంపేట గ్రామంలో జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల పేరుతో పరిటాల కుటుంబం రూ.కోట్లు దోచుకుందని, ప్రజలకేమి చేశారని పాదయాత్రల పేరుతో తిరుగుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు పాదయాత్రల పేరుతో గ్రామాల్లో గొడవలు, కక్షలు రేపేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈమూడేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలే చూసి ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు నాయుడు ఎక్కడ కాలు పెడితే అక్కడ జనం ప్రాణాలు పోగొట్టుకోవాల్సివస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. గోదావరి పుష్కరాలలో 28 మంది ప్రాణాలు పోగా, కందుకూరు సభలో 8 మంది, గుంటూరు సభలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇలాంటి చంద్రబాబు అధికారంలోకొస్తే రాష్ట్రం కూడా సిగ్గు పడుతుందని తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బరహేమలత, వైస్ ఎంపీపీలు విజయ్, నీలిమ, సర్పంచ్‌లు ఉజ్జినప్ప, గౌతమి, ఎర్రిస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు పుష్పలత, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాలపోతన్న, వాసుదేవరెడ్డి, అతికి రెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్, ఆదినారాయణ రెడ్డి, కృష్ణానాయక్, పరిగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాతో ధీమా

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమాతో పేదల ప్రజలకు ధీమా కలిగిస్తోందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో కర్నాటక నాగేపల్లికి చెందిన జయచంద్ర , ఎనుములపల్లి గ్రామానికి చెందిన గంగాద్రి అనారోగ్యంతో చనిపోయారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రూ.లక్ష బీమాకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఉచితంగానే వైఎస్సార్ బీమా సౌకర్యాన్ని అందిస్తున్నారన్నారు. సహజ మరణం పొందిన వారికి రూ.లక్ష , ప్రమాదంతో మరణిస్తే రూ.5 లక్షలు బీమాను వర్తింపజేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా బీమా ఎన్‌రోల్ మెంట్ చేయని వారుంటే వెంటనే ఎన్‌రోల్ మెంట్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అధికారులు శ్రీలక్ష్మి, అరుణ, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రఘునాథరెడ్డి, గంగాద్రి, శంకర్, నరశింహులు తదితరులు పాల్గొన్నారు.



బీమా ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

హెచ్‌ఎం నిర్వాకంతో విద్యార్థులకు అవస్థలు

బత్తలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజనంను పటిష్టంగా అమలు చేస్తోంది. అయితే కిందిస్థాయి సిబ్బంది ప్రభుత్వ ఆశయాన్ని నీరుగారుస్తున్నారు. ఇదే సమయంలో విద్యాశాఖ సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. శుక్రవారం బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగరత్నమ్మ తక్కువ బియ్యం నిర్వాహకులకు ఇవ్వడంతో పలువురు విద్యార్థులు అర్థాకలితో పస్తులుండాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలకు 350 మంది విద్యార్థులు హాజరు కాగా ప్రధానోపాధ్యాయురాలు 260 మందికి మాత్రమే బియ్యం ఇచ్చినట్లు మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోయారు. దాదాపు 28 మంది విద్యార్థులకు భోజనం తక్కువ వచ్చిందన్నారు. ఇదే విషయాన్ని తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంఈఓ చాముండేశ్వరికి తెలపగా వీఆర్‌ఓ రవికాంత్‌రెడ్డి, ఎంఈఓ ఇరువురూ పాఠశాలకు చేరుకుని విద్యార్థులను విచారించారు. అనంతరం హెచ్‌ఎం నాగరత్నమ్మను వివరణ కోరగా 260 మందికి బియ్యం ఇచ్చామని, పప్పు చేసిన రోజున విద్యార్థులు ఎక్కువగా తింటారని, తక్కువ వచ్చిందని ఏజెన్సీ వారు తెలపడంతో మరో నాలుగు కిలోల బియ్యం ఇచ్చానన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినరని, దాంతో ఎంతమంది తింటారోనని విచారించిన తరువాతనే బియ్యం వండటానికి ఇస్తున్నానని ఆమె తెలిపారు. కాగా రోజూ కనీసం 30 మంది విద్యార్థులకు బియ్యం తక్కువగా ఇవ్వడంతో పాటు బిల్లులు కూడా తక్కువగా పెడుతోందని ఏజెన్సీ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.



అన్నం కోసం వేచి ఉన్న విద్యార్థులు

దాడి చేసిన వారిని శిక్షించాలి

పుట్టపర్తి టౌన్: తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండలో నాయీ బ్రాహ్మణలపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తి పట్టణంలో సాయి ఆరామంలో సంఘం జిల్లా ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాల్యవంతం మారుతీప్రసాద్ మాట్లాడుతూ హనుమకొండలో సెలూన్ దుకాణాలు నడుపుతున్న ఓ నాయీబ్రాహ్మణుడిపై గురువారం కొందరు దుండగులు దాడి చేయడం దుర్మార్గమని, ఈసంఘటను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కమ్మెత రమేష్, రామకృష్ణ, రాజా, ప్రవీన్‌కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు అండగా సీఎం వైఎస్ జగన్

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: ఇచ్చిన మాట ప్రకారం అవ్వా, తాతలకు పింఛన్ డబ్బులు పెంచి, వారికి అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్ డబ్బులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం పింఛన్ తీసుకోవాలంటే కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఉండేదన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పింఛన్లు కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగాల్సి ఉండేదన్నారు. నల్లచెరువు మండలంలో ఈ నెల నుంచి 250 మందికి కొత్తగా పింఛన్లను మంజూరు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ అనిత, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, యూసుఫ్, శ్రీనాథ్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, భాస్కర్‌రెడ్డి, జొన్నా సుజాత, గంగాదేవి, కోఆప్షన్ బట్టీ హైదర్‌వలి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, బీసీ సెల్ లక్ష్మీపతియాదవ్, నాయకులు శంకర్, సమీవుల్లా, హైటెక్ రమణ, రమణారెడ్డి, రామాంజనేయులు, రమణారెడ్డి, జిలాన్, గోవిందురెడ్డి, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నల్లచెరువులో పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

పేద విద్యార్థులకు వరం సీబీఎస్ఈ సిలబస్

కదిరి అర్బన్: పేద విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ అందించడం వరంలాంటిదని ఎంఈఓ చెన్నకృష్ణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా సీబీఎస్ఈ సిలబస్‌పై ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఆయన మాట్లాడుతూ సీబీఎస్ఈ అమలుకు జిల్లాలో 49 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. సీబీఎస్ఈ సిలబస్‌తో పది, ఇంటర్ పూర్తి చేస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో సత్తా చాటే అవకాశం ఉంటుందన్నారు. 6వ తరగతి నుంచే జేఈఈ, నీట్ లాంటి పోటీ పరీక్షల్లో రాణిస్తారన్నారు. విద్యార్థి అభ్యసనా సామర్థ్యాలు పెంచేలా బోధన ఉంటుందన్నారు. పేద విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ అందించడం వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో సీబీఎస్ఈ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఈశ్వరీ, జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎంఓ అబ్దుల్‌మాలిక్, ప్రధానోపాధ్యాయులు సురేష్,నరసింహ పాల్గొన్నారు.



శిక్షణ తరగతులకు హాజరైన ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు

క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం

పుట్టపర్తి అర్బన్: గ్రామాల్లో చాపకింద నీరులా పాకుతున్న క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుదామని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తి మండలం పెడపల్లిలో వైద్యాధికారులు, ప్రజలతో కలిసి క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడాలంటూ ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, చికిత్సలపై వైద్యాధికారులు డాక్టర్ నాగరాజునాయక్, డాక్టర్ జ్యోత్స్న పలు సూచనలు చేశారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నగేష్, స్టాఫ్‌నర్సులు గీతాలక్ష్మి, పద్మ, అమ్మాజీ, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, నాగరత్న ,ల్యాబ్ టెక్నీషియన్ చెన్నకేశవ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో హెచ్ డీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించారన్నారు. అత్యాధునిక పరికరాలు ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆస్పత్రి నుంచి రిఫరెన్స్ కేసులను సాధ్యమైనంత వరకు తగ్గించే విధంగా చూడాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రసాద్, నాగమల్లు, నజీమున్నీషా, మధుసూదన్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాలను వేగవంతం చేయండి

అమడగూరు: 'పేదలందరికీ ఇల్లు' కింద మండల వ్యాప్తంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టాలని హౌసింగ్ ఏఈ భానుప్రకాష్ పేర్కొన్నారు. మొదటి విడతలో భాగంగా మండలంలోని పది పంచాయతీలకు 1,300 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నిర్మాణాల ప్రారంభానికి జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలోని లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. రెండో విడతలో 2,500 మందికి ఇళ్లను ఇవ్వడానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కదిరి టౌన్: పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరాఫరా ఉండదని విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీరు శ్రీనివాసనాయక్ తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా కరెంట్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వలీసాబ్ రోడ్డు, జౌకుపాళ్యంఏరియా, జీవిమాను సర్కిల్, రాయచోటి రోడ్డు, శ్మశానం పేట, నిజాంవలీ కాలనీ, నాగిరెడ్డిపల్లి, బేరిపల్లి కాలనీలో విద్యుత్ సరాఫరా ఉండదన్నారు.

ఉర్దూ సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఆరిఫుల్లా



గాండ్లపెంట: రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మలమీదపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు ఎం.ఆరిఫుల్లాను నియమించినట్లు హెచ్‌ఎం రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. తన నియమకానికి సహకరించిన అందరికీ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

ముదిగుబ్బ: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బత్తలపల్లి నుంచి ముదిగుబ్బ వరకూ నాలుగు లైన్ల రహదారిని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా రాళ్లనంతపురం క్రాస్‌లో ఇళ్లు కోల్పోతున్న కుటుంబాలు ఆర్డీఓ తిప్పేనాయక్‌ను కలసి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని విన్నవించారు. శుక్రవారం రాళ్లనంతపురం గ్రామాన్ని ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 30 ఇళ్లు రోడ్డు విస్తరణలో కోల్పోతున్నామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబాల వారమన్నారు. ఉపాధి కోల్పోతే ఎలా బతికేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కోల్పోయిన వారికి స్థలంతో పాటు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆర్డీఓను కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్ర, బాధితులు శేఖర్‌రెడ్డి, యోగానందరెడ్డి, ఓబిలేసు పాల్గొన్నారు.

పక్కాగా పంటల నమోదు

పుట్టపర్తి: రబీలో సాగు చేసిన పంటల నమోదు పక్కాగా చేపట్టాలని బుక్కపట్నం మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, ఏఓ సతీష్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మండల పరిధిలోని మారాల ఆర్బీకేలో సమావేశం నిర్వహించారు. రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన అన్ని రకాల పంటలను నమోదు చేయాలని, డ్రోన్‌లపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆదినారాయణ, సభ్యులు జగన్‌మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక రేపు

కదిరి అర్బన్: మండలంలోని కాళసముద్రం గురుకుల పాఠశాలలో ఈనెల 8న జిల్లా హ్యాండ్‌బాల్ జూనియర్, సబ్‌జూనియర్ జట్ల ఎంపిక ఉంటుందని జిల్లా హ్యాండ్ బాల్ అసోషియేషన్ అధ్యక్షుడు బలరామిరెడ్డి, కార్యదర్శి కమాల్‌బాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిఉన్న క్రీడాకారులు ఉదయం 9 గంటలకే హాజరుకావాలన్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 13, 14 తేదీల్లో క్రిష్ణా జిల్లా గన్నవరంలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్‌పోటీల్లో పాల్గొంటారన్నారు.

యూనిఫాం తప్పనిసరి

తలుపుల: సచివాలయ ఉద్యోగులకు యూనిఫాం తప్పనిసరి అని డీఎల్‌పీఓ సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని లక్కసముద్రం, ఉడమలకుర్తి సచివాలయాలను ఎంపీడీఓ రామానాయక్‌తో పాటు డీఎల్‌పీఓ తనిఖీ చేశారు.

అనధికార లేఅవుట్లలో విక్రయాలు జరపరాదు

కదిరి టౌన్: అనధికార లేఅవుట్లలో ప్లాట్ల క్రయ,విక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు శుక్రవారం తెలిపారు. అనుమతి పొందిన లేఅవుట్లు మాత్రమే ప్లాట్లు క్రయ,విక్రయాలు జరపాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చెన్నేకొత్తపల్లి: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ సలహాల మండలి జిల్లా చైర్మన్ అవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కనుముక్కలలో ఏర్పాటుచేసిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రైతు భరోసా కేంద్రాలను ప్రవేశపెట్టి, రైతుల ఇంటి వద్దకే పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందించారన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సనావుల్లా, ఏఓ ఉదయ్ కుమార్, వ్యవసాయ మండలి మండల అధ్యక్షుడు మందల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ రాళ్లను తొలగించండి

ఎన్పీకుంట: మా సాగు భూముల్లో నిల్వ చేసిన మైనింగ్ రాళ్లను తొలగించాలని బీమబోయినపల్లికి చెందిన రైతులు కోరారు. రైతులు మాట్లాడుతూ పడమరనడింపల్లి పంచాయతీ గడ్డంవారిపల్లి సమీపంలోని పోతలకొండపై కొన్ని నెలలుగా మైనింగ్ పనులు చేస్తూ, రాళ్లను సాగుభూముల్లో నిల్వ చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు.

రక్తహీనతపై అవగాహన

కదిరి అర్బన్: కాళసముద్రం సచివాలయం పరిధిలో శుక్రవారం రక్తహీనత (అనీమియా)పై పట్నం వైద్యసిబ్బంది బాలికలకు అవగాహన కల్పించారు. రక్తహీనతతో వచ్చే సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాజేశ్వరి, వైకేపీ సీసీ నిర్మల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

గాండ్లపెంట: పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉండొచ్చని వైకేపీ ఏపీఎం సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తహీనత లక్షణాలు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్‌ఎం వరలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, పీటీఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.